క్లుప్తంగా

మున్సిపల్ చైర్‌పర్సన్‌కు సన్మానం

కొల్లాపూర్: మున్సిపల్ చైర్‌పర్సన్ మేకల రమ్య నాగరాజును ఆరో వార్డు ప్రజలు శుక్రవారం సన్మానించారు. పట్టణంలోని ఎస్‌ఎం గార్డెన్‌లో ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శాలువాలు, పూల మాలతో సత్కరించారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు రంగినేని జగదీశ్వరుడు, పట్టణ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు భానుప్రకాష్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

కోడేరు: మండల కేంద్రంతో పాటు ఎత్తం తదితర గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి శ్రీరామ్ శుక్రవారం ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. ఏఓ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మందులు కొనుగోలు చేసే రైతులకు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓలు మధుసూదన్‌రెడ్డి, పృథ్వీరాజ్, రవిందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



వెల్దండ: మండల కేంద్రానికి చెందిన బైక్ మెకానిక్ నార్లకంటి పాండు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదివిన 10వ తరగతికి చెందిన స్నేహితులు చందాలు వేసి డబ్బులు జమ చేసుకొని బాధిత కుటుంబానికి రూ.60వేల ఆర్థికసాయం అందజేశారు. వారి పిల్లల భవిష్యత్ కోసం పిల్లల పేరుపై బ్యాంక్‌లో డిపాజిట్ చేసి అందజేశారు. కార్యక్రమంలో రవీంద్రచారి, మట్ట వేణు, సురేష్, వంశీ, శ్రీనివాస్, రమేష్‌చారి, శ్రీనివాస్, వెంకటయ్య, లింగమయ్య తదితరులు ఉన్నారు.

పల్లెవెలుగు బస్సును పునరుద్ధరించాలి

వంగూరు: కల్వకుర్తి నుంచి వయా వంగూరు మీదుగా డిండి వెళ్లే పల్లెవెలుగు బస్సును పునరుద్ధరించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు మహేష్ యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండు నెలల నుంచి పల్లెవెలుగు బస్సు నిలిచిపోవడంతో ప్రయాణికులతో పాటు విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈనెల 24లోగా బస్సును పునరుద్ధరించకుంటే కల్వకుర్తి ఆర్టీసీ డిపో ఎదురుగా ధర్నా చేస్తామని హెచ్చరించారు.

జీరో కరెంట్ బిల్లు కోసం దరఖాస్తు చేసుకోవాలి

లింగాల: ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో ప్రకటించిన 200 యూనిట్ల లోపు బిల్లుకు సంబంధించి జీరో కరెంటు బిల్లు రాని వారు మరోసారి మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ ఆంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే జీరో కరెంటు బిల్లు పథకాన్ని అమలు చేస్తుందని, బిల్లు రాని విద్యుత్ వినియోగదారులు ఆధార్, రేషన్ కార్డు, కరెంటు బిల్లు, ప్రజాపాలన దరఖాస్తు రసీదు జిరాక్స్ కాపీలను మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని ఎంపీడీఓ సూచించారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీఓ కోరారు.

సీసీ రోడ్డును తొలగించిన అధికారులు



తాడూరు: మండలంలోని తుమ్మలసూర్‌లో ఏడాది కిందట గ్రామంలో వేసిన సీసీ రోడ్డును కోర్టు ఆదేశాల మేరకు శుక్రవారం సీసీ రోడ్డును తొలగించారు. గ్రామానికి చెందిన బంక కృష్ణారెడ్డి 211 సర్వేనంబర్‌లో ఉన్న ఎకరాల 3 కుంటల పట్టా భూమిలో 75 మీటర్ల సీసీ రోడ్డును నిర్మించారు. బాధితుడు కోర్టును ఆశ్రయించడంతో కోర్టు ఆదేశాల మేరకు డీపీఓ కృష్ణతో పాటు సీఐ కనకయ్య, తెలకపల్లి, తాడూరు, తిమ్మాజిపేట ఎస్ఐల ఆధ్వర్యంలో రోడ్డును తొలగించారు.

నేడు పండ్ల తోటల సాగుపై అవగాహన

తాడూరు: మండల కేంద్రంలోని రైతువేదికలో శనివారం ఉదయం మిరప, ఆయిల్‌పాం ఇతర పంటల సాగుపై రైతులకు అవగాహన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ అధికారి సాయిరమేష్‌కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల రైతులు పాల్గొని ఆయా శాఖల అధికారులు ఇచ్చే సూచనలు, సలహాలు పాటించాలని కోరారు.



ఉప్పునుంతల బాలుర ప్రాథమిక పాఠశాలలో..



ఊర్కొండలో



తాడూరు అల్లాపూర్ పాఠశాలలో..



అచ్చంపేటలో...



కొల్లాపూర్‌లో..

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

● ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

నాగర్‌కర్నూల్ క్రైం: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ సబిత అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీనిధి, యోగా గురువులు సుదర్శన్, యాదగిరి పాల్గొన్నారు.

బిజినేపల్లి: మండలంలోని నందివడ్డేమాన్ జెడ్పీహెచ్‌ఎస్, తిమ్మాజిపేట మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు యోగా ఆసనాలు వేశారు. హెచ్‌ఎంలు సత్యనారాయణశెట్టి, సంజీవ్, పంచాయతీ కార్యదర్శి లింగారెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

కొల్లాపూర్: పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో ఇన్‌చార్జ్ మెజిస్ట్రేట్ కొండూరు మమతారెడ్డి సమక్షంలో పతంజలి యోగా సమితి జిల్లా అధ్యక్షుడు అర్జున్‌గౌడ్ పర్యవేక్షణలో కోర్టు ఉద్యోగులు, న్యాయవాదులు యోగా ఆసనాలు వేశారు. మినీస్టేడియంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, బ్రహ్మకుమారీస్ సంస్థ కార్యాలయంలో, ప్రభుత్వ పీజీ కళాశాలలో యోగా దినోత్సవం నిర్వహించారు.

కల్వకుర్తి టౌన్: కోర్టు ఆవరణలో కల్వకుర్తి సీనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీదేవి, జూనియర్ సివిల్ కోర్టు జడ్జి కావ్య అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్నారు. యోగా శిక్షకురాలు సునద, సిబ్బంది, న్యాయవాదులు ఉన్నారు. ఆస్పత్రిలో సిబ్బందితో కలిసి సీహెచ్‌సీ సూపరింటెండెంట్ శివరాం యోగా ఆసనాలు వేశారు. రోగులకు మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు గాను యోగా దోహదపడుతుందన్నారు. మొక్కలను నాటి, వారి సిబ్బందితో కలిసి మొక్కలకు నీరు పోశారు. వైద్యులు స్వర్ణలత, యశోదభాయి, పాండురంగ పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు, గురుకుల పాఠశాలలో, హాస్టల్, కేజీబీవీ విద్యార్థినులు యోగాసనాలు చేశారు. అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో పాటు పలువురు పాల్గొన్నారు.

తెలకపల్లి: సరస్వతి శిశుమందిర్ పాఠశాల ఆవరణలో, సిద్దార్థ మోడల్ పాఠశాలలో విద్యార్థులకు యోగా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. శారీరక, మానసిక, భౌతిక, నైతిక ఆధ్యాత్మిక విషయాలలో ఉన్నతను సాధించవచ్చని ఎంపీడీఓ కృష్ణయ్య పేర్కొన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు, ఉమాపతాచార్యులు, చంద్రశేఖర్, చంద్రమౌళి, రవికుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తాడూరు: మండలంలోని అల్లాపూర్ పాఠశాలలో హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి యోగాపై అవగాహన కల్పించారు.

ఊర్కొండ: మండల కేంద్రంలో నిర్వహించిన యోగా దినోత్సవంలో దిబీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, యోగా గురువు పాతర్ల ఆంజనేయులు, మధుసూదన్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, మాజీ సర్పంచులు, మ్యాకాల శ్రీనివాస్, కొమ్ము రాజయ్య, ముచ్చర్ల లక్ష్మారెడ్డి, పాల్గొన్నారు.

ఉప్పునుంతల: బాలుర ప్రాథమిక పాఠశాలలో యోగా ఆవశ్యకతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు బాలమణి, శ్రీనివాసులు, వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



కల్వకుర్తి కోర్టు ఆవరణలో యోగాలో పాల్గొన్న జడ్జిలు, సిబ్బంది

లింగాల: పలు పాఠశాలలో విద్యార్థులు, అవుసలికుంటలో ఉపాధి హామీ కూలీలు యోగా ఆసనాలు వేశారు.

మన్ననూర్: స్థానిక పీటీజీ పాఠశాల నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ఐసీఐసీఐ ఫౌండేషన్ ఫౌండేషన్ పెసిలిటేటర్‌లు గంధం అంతయ్య, కృష్ణగంగ, లింగేశ్వర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

అమ్రాబాద్: అమరేశ్వరాలయం, ప్రభుత్వ డిగ్రీకళాశాలలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు మాట్లాడుతూ యోగా, ధ్యానంతో ఆరోగ్యం కలుగుతుందన్నారు. మండల అధ్యక్షుడు రాజు, బీజేవైఎం నాయకులు మడ్డి నగేష్‌గౌడ్, మల్లేష్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: జెడ్పీహెచ్‌ఎస్ బాయ్స్ హైస్కూల్‌లో పతంజలి యోగా నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు అర్జున్‌గౌడ్ విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించారు. సూర్యనమస్కారాలు, ప్రాణయామం కలిగే ప్రయోజనాలను వివరించారు. హెచ్‌ఎం సీవీ రావు, నర్సింహ, శ్రీధర్, పాల్గొన్నారు.

వెల్దండ: మండలంలోని చెర్కూర్‌లో ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి జాతీయ ఉపాధి హామీ కూలీతో యోగా అసనాలు వేయించారు. ఏపీఓ ఈశ్వర్, కార్యదర్శి రూప్‌సింగ్, ఫీల్డ్‌అసిస్టెంట్ కృష్ణయ్య, ఉపాధి సిబ్బంది తదితరులు ఉన్నారు.

కల్వకుర్తిరూరల్: పట్టణ ప్రజలకు ఆర్‌ఎస్‌ఎస్ స్వయం సేవకులు యోగా డే శుభాకాంక్షలు తెలిపారు.

కోడేరు: మండల కేంద్రంతో పాటు కొండ్రావుపల్లి, ఎత్తం పాఠశాలల్లో ఉపాధ్యాయులు బాలకిష్టయ్య, వెంకటేష్, రమణయ్య, రాఘవేంద్ర పాల్గొన్నారు.



బిజినేపల్లిలో..



తెలకపల్లి మండలం సరస్వతి శిశుమందిర్‌లో..



వెల్దండ మండలం చెర్కూర్‌లో..



పెంట్లవెల్లిలో..



మన్ననూరు పీటీజీ పాఠశాల ఆవరణలో ..



లింగాల మండలం అవుసలికుంటలో ..



కోడేరు మండలం ఎత్తం పాఠశాలలో..



కల్వకుర్తి ఆస్పత్రిలో ..



కల్వకుర్తిలో ఆసనాలు వేస్తున్న యువకులు

'నీట్' రద్దు చేయాలని రాస్తారోకో

మన్ననూర్: నీట్ పరీక్షలో జరిగిన అవకతవకపై విచారణ చేపట్టి తక్షణమే నీట్ పరీక్షను రద్దు చేయాలని ఎన్‌ఎస్‌యూఐ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ నల్లవెల్లి యశ్వంత్ డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు రామావత్ సంతోష్ సమక్షంలో శ్రీశైలం–హైదరాబాద్ ప్రధాన రహదారి మన్ననూర్‌లోని అంబేడ్కర్ కూడలీలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్‌టీఏ డైరెక్టర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పదవి నుంచి తొలగించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు రహీం, శ్రీనివాసులు, ఎన్‌ఎస్‌యూఐ, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, వెంకటరమణ, సత్యనారాయణ, హన్మంత్‌రెడ్డి, శివాజీ, రాజారాం, వెంకటయ్య, పవన్, బాలయ్య, సుధాకర్, అన్వేష్, రాజు తదిరులు పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలోని హైదరాబాదు–శ్రీశైలం జాతీయ రహదారిపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నీట్ పరీక్షను రద్దు చేయాలని రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుపై బైఠాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కాంగ్రెస్‌పార్టీ నాయకులకు నచ్చజెప్పి రాస్తారోకోను విరమింపజేశారు. మండల అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, నాయకులు పుల్లయ్య, రామచంద్రయ్య, రషీద్, కాదురామ్‌నాయక్, తిరుపతిరెడ్డి, ఎర్రశ్రీను, శ్రీనివాస్‌యాదవ్ ఉన్నారు.



మన్ననూర్‌లోని అంబేద్కర్ కూడలిలో రాస్తారోకో చేస్తున్న ఎన్‌ఎస్‌యూఐ, కాంగ్రెస్ నాయకులు

జయశంకర్ ఆశయసాధనకు కృషి చేద్దాం



జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్‌రూరల్: ఆచార్య జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని ఆల్‌ఇండియా ప్రొఫెసర్ జయశంకర్ ట్రస్ట్ చైర్మన్ వంగూరు జయశంకర్ అన్నారు. శుక్రవారం ఉయ్యాలవాడ అంబేడ్కర్ చౌరస్తా దగ్గర ఆచార్య జయశంకర్ 13వ వర్ధంతిని ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వంగూరి జయశంకర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రొ. జయశంకర్ పాత్ర మరిచిపోలేమన్నారు. తొలి, మలిదశ ఉద్యమాల్లో ఆయన రచనలతో చైతన్యం చేశారని కొనియాడారు. ట్రస్ట్ ఉపాధ్యక్షుడు అరవిందాచారి, మహేష్, మోహన్, రాములు, బాబు, మల్లయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

బాధితురాలికి న్యాయం చేయాలి

సాక్షి, నెట్‌వర్క్: కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి గ్రామానికి చెందిన ఆదివాసి చెంచు మహిళా కాట్రాజు ఈశ్వరమ్మపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరుతూ శుక్రవారం నాగర్‌కర్నూల్‌లో ఆదివాసి చెంచు సంఘాల ఆధ్వర్యంలో ఎస్పీ గైక్వాడ్ వైభవ్‌రఘునాథ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు ఈశ్వరమ్మను బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి, చైతన్య మహిళ సంఘం రాష్ట్ర కో కన్వీనర్ శ్రీదేవి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు, ఐద్వా సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత, ఈశ్వరమ్మ, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్‌నాయక్, కేవీపీ ఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న, ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ, బీఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పృథ్వీరాజు, సీపీఎం నాయకులు పరామర్శించారు. బాధిత కుటుంబానికి రూ. 25లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు. పెంట్లవెల్లిలోని గ్రంథాలయం ఎదుట సీఐటీయూ ఈశ్వర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈశ్వరమ్మపై జరిగిన పాశవిక దాడి ఘనటపై ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరపాలని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.పర్వతాలు డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులు కొల్లాపూర్ పట్టణంలోని జగ్జీవన్ రామ్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయని పక్షంలో ఆందోళన చేపడుతామని దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి, మాలల చైతన్య సమితి రాష్ట్ర నాయకుడు రామదాసు హెచ్చరించారు. ఆస్పత్రిలో బాధిత మహిళను పౌరహక్కుల సంఘం ప్రతినిధి జయవింద్యాల పరామర్శించి వివరాలు సేకరించారు. ఈశ్వరమ్మకు తక్షణ సాయంగా రూ.25 వేలు అందించినట్లు ఐటీడీఏ పరిపాలనా అధికారి జాఫర్ ఉసేన్ తెలిపారు. బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు జానకి, నాయకులు నిమ్మల శ్రీనివాస్, బలమూరి రామస్వామి, నిమ్మల శివ, గోవిందు, బర్మల మల్లయ్య, ఐలేని వెంకట్ స్వామి, బండి వెంకటేష్, బండి శివ, సలేశ్వరం పాల్గొన్నారు.



ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆదివాసి చెంచు సంఘం నాయకులు

వేలం ద్వారా రూ.1.44 లక్షల ఆదాయం

కొల్లాపూర్: సారా, నల్లబెల్లం తరలిస్తూ పట్టుబడిన వాహనాలకు శుక్రవారం పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం వద్ద వేలం పాట నిర్వహించారు. జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధాకర్, సీఐ నాగిరెడ్డి సమక్షంలో 7 ద్విచక్ర వాహనాలకు నిర్వహించిన వేలం ద్వారా రూ.1.44 లక్షల ఆదాయం వచ్చిందని అధికారులు పేర్కొన్నారు.

వాహనాల తనిఖీలు



కల్వకుర్తి టౌన్: వాహనాలకు సరైన పత్రాలు లేకుండా నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ నాగార్జున హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని పలుచోట్ల వాహనాల తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు, నంబర్‌ప్లేట్లు లేని 20 వాహనాలను సీజ్ చేశారు. ఎస్ఐలు మాధవరెడ్డి, రాంచందర్‌జీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అరుదైన ఆపరేషన్

అచ్చంపేట రూరల్: పట్టణానికి చెందిన పుల్లయ్యకు కాలు మడమపై నరం తెగి బాధపడుతున్నాడు. దీంతో పట్టణంలోని సురక్ష పీపుల్స్ ఆస్పత్రి వైద్యులను సంప్రదించాడు. స్కానింగ్, ఇతర పరీక్షలు చేసి ఆకిలిస్ టెండాన్ తెగినట్లు నిర్ధారించారు. సీనియర్ సర్జన్ డాక్టర్ సీపీ చైతన్య సమక్షంలో డాక్టర్ అరుణ్‌కుమార్, వెంకట్‌రెడ్డి సహకారంతో తెగిన నరాన్ని అతికించారు. ఇలాంటి ఆపరేషన్‌లు పెద్ద ఆస్పత్రిలోనే నిర్వహిస్తారని, మారుమూల ప్రాంతంలోని ఆస్పత్రిలో నిర్వహించడం ఇదే మొదటిసారని డాక్టర్ సీపీ చైతన్య తెలిపారు.

నాణ్యమైన భోజనం అందించాలి

తెలకపల్లి: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీఓ కృష్ణయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతోపాటు గౌరెడ్డిపల్లి పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా తెలకపల్లిలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. మధ్యాహ్నం విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. గౌరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు, గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు ఉచిత పుస్తకాలు, దుస్తులు, సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈఓ భాస్కర్, ఏపీఎం నిరంజన్, అనిత తదితరులు పాల్గొన్నారు.



భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ కృష్ణయ్య

బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన

అమ్రాబాద్: పదర ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాగ అనీల్ డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పదర మద్దిమడుగు రహదారిపై విద్యార్థులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులుగా పాఠశాలలో మధ్యాహ్న భోజనం వడ్డించక పోవడంతో విద్యార్థులు ఇంటికి వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. . ఈ విషయంపై ఇన్‌చార్జ్ హెచ్‌ఎంను వివరణ కోరగా గురువారం రోజు మాత్రమే వంట చేయలేదని పేర్కొన్నారు.

దుకాణాల పరిశీలన

కల్వకుర్తి: బస్టాండ్‌లోని దుకాణా సముదాయాలను శుక్రవారం రీజినల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కుర్మయ్య పరిశీలించారు. వాటి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా ఏర్పాటు చేయబోయే దుకాణాలకు సంబంధించి టెండర్ వేయాలనుకునే వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని రూ.1.5లక్షలు డిపాజిట్ కట్టాలని కోరారు. మరో 18 దుకాణాలకు టెండర్లను ఆహ్వానిస్తున్నామని, టెండర్‌లో రిజర్వేషన్లు కూడా అమలు చేస్తామని పేర్కొన్నారు. టెండర్లు దక్కించుకున్న వారికి ఆరు నెలల్లోనే దుకాణాలను అందజేస్తామని, కల్వకుర్తి బస్టాండ్‌లో అందుకు సంబంధించిన ఫ్లెక్సీని ఏర్పాటు చేశామని, మరిన్ని వివరాలకు డిపో మేనేజర్‌ను లేదా కల్వకుర్తి దుకాణాల ఇన్‌చార్జ్ సెల్: 9912295121 నంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ సుభాషిణి, ఆర్టీసీ సిబ్బంది, దుకాణాదారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు కాపాడాలని వినతి

ఊర్కొండ: మండలంలోని తిమ్మన్నపల్లి శివారు కుంటలు, ప్రభుత్వ భూములు సర్వే నిర్వహించి స్వాధీనం చేసుకోవాలని గ్రామస్తులు తహసీల్దార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. శేఖర్, సాయన్న, రంగయ్య, చిన్న బాలయ్య, చెన్నయ్య, జంగయ్య, చెన్నయ్య, సత్యం, పెద్ద బాలయ్య, శీను శేఖర్, ఆంజనేయులు, చెన్నయ్య ఉన్నారు.

ముగిసిన శిక్షణ తరగతులు



లింగాల: మండల కేంద్రంలోని రైతువేదికలో అంగన్‌వాడీ టీచర్లకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ తరగతులు శుక్రవారం ముగిశాయి. ఐసీడీఎస్ సీడీపీఓ లక్ష్మి హాజరై మాట్లాడారు. ప్రీస్కూల్ పిల్లలకు బోధనలో అవలంభించాల్సిన మెళకువలపై అవగాహన కల్పించారు. కొత్తగా రూపొందించిన 'ప్రియదర్శిని' అనే పుస్తకంలో పొందుపర్చిన 9 అంశాల గురించి వివరించారు. చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాలు చదువుకు పునాది లాంటిదన్నారు. సులభ పద్ధతిలో ఆటాపాటల ద్వారా చిన్నారులను ఆకర్శించే విధంగా బోధన చేయాలని సూచించారు. సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, గిరిజ అమృతమ్మ, భారతి, నిర్మల, పార్వతి, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు. పాల్గొన్నారు.